
# మిత్రుడి కోసం

డా॥ పులిగిళ్ల నర్శింగరావు




**"ఒరేయ్...ఒరేయ్...ఏం మాట్లాడుతున్నావో తెలుస్తోందా నీకు? అసలు మతి ఉండే అలా మాట్లాడుతున్నావా? ఇన్ని రోజులు నేనే స్వప్న, స్వప్నే నేను, స్వప్న లేనిదే బ్రతకలేను, స్వప్న నా కోసమే పుట్టింది, నేను స్వప్న కోసమే పుట్టానంటూ సినిమా డైలాగులు చెప్పి ఈ రోజు ఇలా మాట్లాడ్డానికి నీకు మనసెలా ఒప్పింది రా..." ఆవేదన, ఆక్రోశం కలగలిసిన గొంతుతో దీనంగా అడుగుతున్నాడు సురేంద్ర, భాస్కర్‌ని.**

**"ఒరేయ్...పదే పదే జరిగిపోయింది గుర్తు చేయకు. ముందు జరగాల్సింది చూడు" విసురుగా అన్నాడు భాస్కర్, సురేంద్రతో.**

"ఏమిట్రా జరగాల్సింది?" ప్రశ్నించాడు సురేంద్ర.

"నీవు ఏం చేస్తావో నాకు మాత్రం తెలీదు. స్వప్నకు నేనంటే అసహ్యం కలిగేలా చెయ్యి. స్వప్నకు నాకు పెళ్ళి కుదరని పని అని చెప్పు."

"అసలు స్వప్న చేసిన తప్పు ఏమిట్రా? స్వప్నను చూడకుండా క్షణమైనా ఉండలేని వాడివి. స్వప్నే నా సర్వస్వం అంటూ ప్రగల్భాలు పలికిన వాడివి, ఈ రోజెందుకురా ఇలా మాట్లాడుతున్నావు?" ప్రశ్నించాడు సురేంద్ర.

"చూడు సురేంద్రా! నేను స్వప్నను ప్రేమించిన మాట వాస్తవమే కానీ ఏనాడు కూడా నేను స్వప్నను ఆమె అందం చూసో, ఆమె వ్యక్తిత్వం చూసో ప్రేమించలేదు. ఆమె ఆస్తి చూసి ప్రేమించాను. ఆమె తండ్రికి స్వప్న ఒక్కతే కూతురు. మిగతా వారసులు ఏవరూ లేరు. ఆ సంగతి నీకు కూడా తెలుసు. స్వప్నను పెళ్ళి చేసుకుంటే ఆ ఆస్తి అంతటికీ వారసుణ్ణి కావచ్చు అని భావించా! కానీ తనొకటి తలిస్తే దైవం మరొకటి తలచింది అన్నట్లు కథంతా అడ్డం

తిరిగింది. నిన్న సాయంత్రం స్వప్నను కలిశాను. మన పెళ్ళికి మీ నాన్నను ఎలా ఒప్పిస్తావు అని అడిగా. దానికి స్వప్న చెప్పిన సమాధానం విని తల తిరిగిపోయింది. అందుకే నేను స్వప్నను వదిలించుకోవాలను కుంటున్నా" విసురుగా జవాబు ఇచ్చాడు భాస్కర్.

"అసలు స్వప్న ఏమందిరా?" స్వప్న చెప్పిన ఆ సమాధానం ఏమిటి? సురేంద్రలో ఒక్కటే టెన్షన్ స్వప్న ఏమందో తెలుసు కోవాలని.

"ఆ...ఇంకేమంటుంది? ఆల్‌రెడీ మా నాన్నకు మన ప్రేమ సంగతి చెప్పేశా. ఆయన ససేమిరా ఒప్పుకోవడం లేదు. తన తాహతుకి తగిన సంబంధం తీసుకొస్తా, నోరు మూసుకుని తాళి కట్టించుకో అన్నాడట. ఈమె మాత్రం నాకు మా నాన్న వద్దు. మా నాన్న ఆస్తి వద్దు. నాకు నువ్వే కావాలి అంటూ సినిమా హీరోయిన్ లెవల్లో డైలాగులు చెప్పింది. కానీ ఆస్తి లేని స్వప్న నాకెందుకు? అందుకే వదిలించుకోవాలని చూస్తున్నా" అంటూ ముగించాడు భాస్కర్.

"ఒరేయ్! సిగ్గు లేదట్రా నీకు ఆ మాట అనడానికి! నిన్ను ప్రాణానికి ప్రాణంగా ప్రేమించిన స్వప్నని మోసం చేయడానికి నీకు మనసెలా ఒప్పిందిరా?" ఆవేదన నిండిన స్వరంతో అడిగాడు సురేంద్ర.

"వద్దు...వద్దు...ఆ సినిమా డైలాగులే వద్దు అనేది. మనసు, ప్రేమ ఇలాంటివి కాదురా నాకు కావాల్సింది...ఆస్తి...ఆస్తి... నాకు కావాల్సింది ఆస్తి ఒక్కటే. ఆ ఆస్తి లేని స్వప్న నాకొద్దు" అంటూ రెండు చేతులు జోడించాడు భాస్కర్.

ఆవేశాన్ని అణచుకోలేకపోయాడు సురేంద్ర. "ఒరేయ్....నువ్వు చివరకి పురుగులు పడి చస్తావురా" అంటూ అక్కడి నుంచి వెళ్ళిపోయాడు సురేంద్ర.

వాస్తవానికి స్వప్నను భాస్కర్ కన్నా ముందే సురేంద్ర ప్రేమించాడు. కానీ చెప్పుకోలేకపోయాడు. తను చెప్పాలను కుంటున్న తరుణంలో భాస్కర్ అసలు విషయం చెప్పడంతో సురేంద్ర షాక్‌కు గురయ్యాడు. ప్రాణమిత్రుణ్ణి వదులుకోవడం ఇష్టం లేక స్వప్నపై తనకున్న ప్రేమని తన గుండెల్లోనే సమాధిచేశాడు. భాస్కర్, స్వప్నలు ఒకటి కావడానికి తన వంతు సహాయం అందించాడు.

సురేంద్ర ద్వారా భాస్కర్ గురించి తెలుసుకున్న స్వప్న షాక్‌కు గురైంది. క్షణ కాలం పాటు నమ్మలేకపోయింది. కానీ సురేంద్ర మీద ఉన్న నమ్మకంతో నమ్మాల్సి వచ్చింది. భాస్కర్‌ను నిలదీయాలన్నంత కోపం వచ్చినా అతను ముంబాయి వెళ్ళి పోయాడని తెలిసి ఏమీ చేయలేకపోయింది. ఇన్ని రోజులు నేను మనసారా ప్రేమించింది ఇలాంటి నయవంచకుడినా అనుకుంటూ క్షణక్షణం కుమిలిపోయింది.

డిప్రెషన్‌కు గురై పిచ్చిదానిలా తయారైన స్వప్నను మళ్ళీ మామూలు మనిషిని చేయడానికి సురేంద్ర చాలా కష్టపడాల్సి వచ్చింది. సురేంద్ర చేసిన ప్రయత్నాలు ఫలించి స్వప్న మళ్ళీ మామూలు మనిషయింది.

ఓ మంచి సమయం చూసి సురేంద్ర తను గతంలో స్వప్నను ఏ విధంగా ప్రేమించింది, ఎందుకు తన ప్రేమను చంపుకోవాల్సి వచ్చిందో స్వప్నకు, స్వప్న తండ్రికి చెప్పేశాడు.

సురేంద్ర చెప్పింది విని చలించిపోయింది స్వప్న. ముందే ఎందుకు చెప్పలేదంటూ కన్నీళ్ళతో నిలదీసింది. బోరున ఏడుస్తూనే సురేంద్ర గుండెలపై వాలిపోయింది.

స్వప్నకు పెద్దింటి సంబంధం తేవాలని ఎన్నో కలలు కన్నాడు ఆమె తండ్రి. కానీ స్వప్న ఒక దశలో పిచ్చిదానిలా మారితే మళ్ళీ ఆమెను మామూలు మనిషిని చేయడానికి సురేంద్ర పడ్డ తపన చూశాక తన అభిప్రాయాన్ని మార్చుకున్నాడు. పెద్దింటి సంబంధం తేగలను కానీ సురేంద్ర లాంటి మంచి మనిషిని ఖచ్చితంగా తేలేను అన్న నిర్ణయానికి వచ్చాడు. స్వప్న సురేంద్రల పెళ్ళికి పచ్చ జెండా ఊపాడు.

* * *

సురేంద్ర, స్వప్నల పెళ్ళయిందని తెలుసుకుని ఎక్కడ లేని సంతోషానికి గురయ్యాడు భాస్కర్.

భాస్కర్ ముంబాయిలో ఉన్నాడు అన్న



# అర్జున్ ముండా అధికార విలాసం

తర్జనభర్జనల అనంతరం, నిరసనల నివేదనతో, రాష్ట్రపతి, సుప్రీం కోర్టుల జోక్యంతో ఎలాగైతేనేం అర్జున్ ముండా, జార్ఖండ్ రాష్ట్ర ముఖ్యమంత్రి పదవిని దక్కించుకున్నారు. 'గవర్నర్ సిబ్తె రజి' చర్యను అందరూ వేలెత్తి చూపారు. అందలం ఎక్కగానే ముండాగారు కొత్త పథకాలు ప్రారంభించారు. ఆ రాష్ట్రంలో పేదరికంలో మగ్గిపోతున్న 54 శాతం, పేద ప్రజల అభివృద్ధికి ఆకలిచావుల నివారణకు అనుకున్నారా! కాదు. ఆ రాష్ట్ర గవర్నరు, తను, తన మంత్రిమండలి సుఖంగా ప్రయాణించడానికి 2.40 కోట్ల వ్యయంతో 16 అధునాతన కొత్త లాన్సర్ కార్లు కోసం. ఇందులో 42 లక్షల విలువ చేసే మెర్సిడెస్ సెడన్ కారు గవర్నరు సిబ్తె రజిగార్కి ప్రత్యేకంగానట. బహుశా ఆయనగార్ని మంచి చేసుకోవడానికి కావచ్చు.

అక్కడి మంత్రులు, అత్యున్నత కార్యదర్శులు, అంబాసిడర్లలో తిరగలేక సతమత మవుతున్నారట మరి! అందుకని మంత్రులకోసం హుందాగా వుండే కొత్త లాన్సర్స్ కావాల్సిందేనట. ఆ పైన అక్కడి అత్యున్నత న్యాయమూర్తులు కూడా తమకూ అవి కావాలని డిమాండ్ చేయవచ్చునట. ప్రస్తుతం వారంతా 'మారుతి ఎస్టీమ్'లతో సరిపెట్టు కుంటున్నారట. మారుతున్న కాలానికి అనుగుణంగా, భద్రతా కారణాల దృష్ట్యా కూడా వీటి అవసరం వుందని అంటున్నారు. ఇదండీ ఆదర్శ ఎన్.డి.ఏ.లోని భాజపా నిరాడంబరత!



## ఉద్యోగాలలో సంతృప్తి!



ఇటీవల లండన్‌లోని (యు.కె. క్వాలిఫికేషన్స్ అథారిటీ, సిటీ అండ్ గిల్డ్స్) సంస్థ నిర్వహించిన సర్వే ఫలితాలు కొన్ని ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి తెచ్చాయి. ఏ వృత్తిలో ఉన్నవారు తమ వృత్తితో పూర్తి సంతృప్తికరంగా ఉన్నారు అన్న విషయం మీద జరిగింది సర్వే. ప్రథమ శ్రేణిలో ఎవరు వచ్చారో తెలుసా? క్షురకర్మ (Hairdressers) చేసేవారు. వారి తర్వాత మతాధికారులు, హోటళ్ళలోని నలభీములు (Chefs), బ్యూటీ పార్లర్‌లో పనిచేసేవారు (beauticians), ప్లంబర్లూ వచ్చారుట. అందరికన్నా తమ వృత్తితో అసంతృప్తిగా ఉన్నవారి జాబితాలో ప్రప్రథమంగా సమాజ సేవకులు (సోషల్ వర్కర్స్) ఉన్నారుట. వారి వెనకాలే ఆర్కిటెక్‌లు, ప్రభుత్వ ఉద్యోగులు, ఎస్టేట్ ఏజెంట్లు, కార్యదర్శులు, ఆఖరిగా లాయర్లు ఉన్నారుట. మరో ఆసక్తికర విషయం సర్వేలో తేలిందేమంటే 70 శాతం తమ చేతులతో పనిచేసేవారు (ఒకేషనల్) తమ వృత్తిలో సంతృప్తి చూపిస్తే, 63 శాతమే ఆఫీసులో పనిచేసేవారు తృప్తిగా వున్నామన్నారు. ఆ సంస్థ డైరెక్టర్ చెప్పేదేమంటే ఈ రోజుల్లో ఉద్యోగాలలో సంతృప్తి, ఆనందం పొందటమంటే ప్రతి మనిషి తను చేసే వృత్తి తనలో దాగి ఉన్న ప్రతిభనీ, నైపుణ్యాన్నీ ఉపయోగపరచుకొని తనకు గుర్తింపు తెస్తోందని భావించటమే. ఆ గుర్తింపు కోసమే ఇటీవల చాలామంది డెస్క్ జాబ్స్ వదిలేసి వృత్తి ఉద్యోగాలకి మారుతున్నారని కూడా ఆయన అంటున్నారు మరి!

**- వి.కె. మోహన్**

మాటే గానీ క్షణక్షణం ఇక్కడ ఏం జరుగుతోందో తెలుసుకోవడానికే ప్రాధాన్యం ఇచ్చాడు. తన ప్రాణమిత్రుడి పెళ్ళి కళ్ళారా చూడలేకపోవడం భాస్కర్‌కు బాధగానే ఉన్నా అంతిమంగా ఏం జరగాలని తను కోరుకున్నాడో అదే జరిగినందుకు ఆ బాధను మరచిపోయాడు.

ఇప్పటికిప్పుడు సురేంద్ర, స్వప్నల దగ్గరకు వెళ్ళి వాళ్ళను మనస్ఫూర్తిగా ఆశీర్వదించాలని ఉంది. కానీ తను అలా వెళ్ళలేదు. తనని చూడగానే వాళ్ళు అసహ్యించుకుంటారు. కథంతా చెబితే వాళ్ళు మళ్ళీ షాక్‌కు గురవుతారు. మళ్ళీ తనపై సానుభూతి, పెళ్ళి చేసుకున్న ఆనందం ఆవిరవుతుంది. వాళ్ళ మొహంలో తను ఏం చూడాలనుకున్నాడో అది మాయం అవుతుంది. అది ఇష్టం లేదు భాస్కర్‌కి. అందుకే ముంబాయిలోనే ఉండాలని నిర్ణయించుకున్నాడు.

ఇప్పుడు భాస్కర్‌కి తృప్తిగా ఉంది.

మనసంతా హాయిగా ఉంది.

టెన్షన్ అంతా తగ్గిపోయినట్లు, గుండెల మీద నుంచి బరువేదో మాయమైపోయినట్లు ఉంది.

తన మిత్రుడి కన్నా ఎక్కువ తనకు ఏదీ లేదని భావించే భాస్కర్ చాలా రోజుల తర్వాత హాయిగా నిద్రపోగలిగాడు.

నిజానికి భాస్కర్ స్వప్నను మనస్ఫూర్తిగా ప్రేమించాడు. 'మా నాన్న వద్దు, ఆయన ఆస్తి వద్దు. నాకు నువ్వే కావాలి' అని స్వప్న చెప్పడంతో తమ పెళ్ళికి అండగా ఉండమని అడగడానికి ఓ రోజు ఉదయాన్నే సురేంద్ర ఇంటికొచ్చాడు భాస్కర్. సరిగ్గా అంతకు అరగంట ముందే సురేంద్ర మరో స్నేహితుని ఇంటికెళ్ళాడు. సురేంద్ర వాళ్ళ అమ్మ మాత్రమే ఉంది. ఎలా ఉన్నావు బాబూ అంటూ పలుకరించి కుర్చీలో కూర్చోబెట్టి టీ తెస్తానంటూ వంట గదిలోకెళ్ళిపోయింది.

నీల్ కమల్ కుర్చీలో కూర్చున్న భాస్కర్‌కు ముందర టేబుల్‌పై ఉన్న ఓ డైరీ ఆకర్షించింది. వెంటనే అందుకుని పేజీలు తిరగేశాడు. అంతే! ఒక్కసారిగా భాస్కర్ తల తిరిగిపోయినంత పనైంది. ఏదైతే భాస్కర్‌కు తెలియకూడదని సురేంద్ర భావించాడో అదే ఇప్పుడు భాస్కర్ కళ్ళలో పడింది. సురేంద్ర తల్లి ఇచ్చిన టీ త్రాగి, డైరీ టేబుల్‌పై పెట్టి, సురేంద్రను మళ్ళీ కలుస్తానని చెప్పి గబగబా బయటికొచ్చాడు భాస్కర్. వచ్చే ముందు మనసులోనే అనుకున్నాడు భాస్కర్, 'అమ్మా! ఏది ఏమైనా స్వప్నని నీ కోడల్ని చేస్తా!' ❋

